
రవీంద్రనగర్‌కాలనీ కెప్టెన్ వీరరాజారెడ్డి పార్కులో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


నాచారంలో మ్యానిఫెస్టో పత్రాలను పంచుతూ ఓటు అడుగుతున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

# బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మి మోసపోవద్దు

- **ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**
- **పలు ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం..**
- **ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేయాలని విజ్ఞప్తి..**

ఉప్పల్, నవంబర్ 7 : మోసపూరితహామీలతో వస్తున్న బీజేపీ, కాంగ్రెస్‌పార్టీల మాటలను నమ్మి మోసపోవద్దని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ఓటును అభ్యర్థించారు. రవీంద్రనగర్‌కాలనీ కెప్టెన్ వీరరాజారెడ్డి పార్కులో వాకర్స్‌ను, యోగ, మెడిటేషన్ చేస్తున్నవారిని కలిసి ఓటు అభ్యర్థించారు. అదేవిధంగా నాచారంలో పాదయాత్ర చేపట్టారు. నాచారంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నాచారం కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఈమేరకు ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. వాహనదారులు, మహిళలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

***కాప్రా డివిజన్‌లో..***

కాప్రా, నవంబర్ 7: కాప్రా డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా విడిపోయి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని, బీఎల్ఆర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. మహిళా నేతలు గృహిణిలను కలుస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గాంధీనగర్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథం వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకుడు మహేష్, కొప్పులకుమార్, ఇంద్రయ్య, రాజేష్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

***ప్రచారానికి స్పందన..***

చర్లపల్లి, నవంబర్ 7 : చర్లపల్లి డివిజన్‌లో చేపడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో స్థానికులు, కాలనీవాసులు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు ప్రకటిస్తున్నారని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని కుషాయిగూడ సాయినగర్, కృష్ణానగర్, వెంకట్‌రెడ్డినగర్, అయ్యప్ప కాలనీ, తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో చేపడుతున్న ప్రచారంకు అన్ని వర్గాల నుంచి అపూర్వ స్పందన వస్తుందని, బీఆర్ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ అందించేందుకు డివిజన్‌లో ప్రచారంను ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్, పాండాల శివకుమార్‌గౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, జాండ్ల సత్తిరెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, చల్లా వెంకటేశ్, సారి అనిల్, కడియాల యాదగిరి, లక్ష్మారెడ్డి, కొమ్ము సురేశ్, సానెం రాజుగౌడ్, కొమ్ము రమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రమౌళి, ఆనంద్ రాజుగౌడ్, మురళి, పాండు, సోమయ్య, ముత్యాలు, రవి, బాల్‌రాజు, వెంకట్‌రెడ్డి, నజీర్, పుష్పలత, నవనీత, సత్తెమ్మ, లలిత, రాధకృష్ణలతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

***బీఆర్ఎస్ గెలుపు ఖాయం..***

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ఏఎస్‌రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, కొత్త రామారావు, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ భావన రుషి పద్మశాలి టౌన్‌షిప్‌లో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా నాయకులతో కలిసి వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీ అందించేందుకు ప్రచారంను ముమ్మరం చేస్తున్నామని, ఎన్నికల మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రచారం చేస్తుండటంతో స్థానికులు పార్టీకి మద్దతు ప్రకటించి ప్రచారంలో పాల్గొంటున్నారన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, నాయకులు శేర్ మణెమ్మ, బేతాల బాల్‌రాజు, పెంచల సురేందర్‌రావు, మురళిపంతులు, గోలి శ్రీనివాస్, కందాడి సుదర్శన్‌రెడ్డి, కందుల లక్ష్మీనారాయణ, బాల్‌నర్సింహా, శోభారాణి, దుర్గా, శిరీషారెడ్డి, రజిత, రామతులసీ, నాగేశ్వర్‌రెడ్డి, బసవయ్య, మహ్మద్ బాజీబాషా, కృష్ణ, సురేందర్‌చారి, గడ్డం శ్రీను, సింగం రాజు, గోవర్దన్, సత్తెమ్మ, యాకయ్య, సింగారపు రాజు, మట్ట గిరి, మొగులయ్య, సాయిరెడ్డి, నితిన్, దాసు, సూర్య నారాయణ, రమేశ్‌చారి, భాస్కర్, హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, తదితరులు

# కారెక్కిన కాంగ్రెస్ నేతలు

మల్లాపూర్/కాప్రా, నవంబర్ 7: కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఏళ్ల తరబడి ఎంతో కష్టపడినప్పటికీ సముచిత స్థానం దక్కడం లేదని అంతృప్తితో ఉన్న ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మల్లాపూర్ డివిజన్ గ్రీన్‌హిల్స్‌కాలనీలో మొయిన్ భాయ్ ఆధ్వర్యంలో ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నుంచి వంద మంది మైనారిటీ కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, కటార్ల భాస్కర్, హమాలి శ్రీను, ఎస్‌వి శివకుమార్, మహ్మద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

**రామంతాపూర్, నవంబర్ 7 :** ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ అభివృద్ధికి ఆకర్షితులైన పాత రామంతాపూర్ కు చెందిన కాంగ్రెస్ మహిళానాయకురాళ్లు సంగీత, అరుణ, లత, రూప, నిర్మల మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సర్వబాబు యాదవ్, సంబెటి నరేశ్,కీర్తి రెడ్డి, రేణుక,భాగ్యలక్ష్మి, రాజు పాల్గొన్నారు.


చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీఐఎల్ పరిశ్రమ వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ బొంతు శ్రీదేవి – **చర్లపల్లి, నవంబర్ 7**


రామంతాపూర్ లింగారెడ్డి గార్డెన్‌లో జరిగిన బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి

## పథకాలు ప్రతి ఇంటా చెప్పాలి

**ఉప్పల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి**

రామంతాపూర్, నవంబర్ 7 : ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటింటా చెప్పా లని ఉప్పల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ మేరకు మంగళవారం రామంతాపూర్ లింగారెడ్డి గార్డెన్‌లో జరిగిన బూత్ కమిటీ కార్యకర్తల శిక్షణా శిబిరాల సమావేశంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డితో కలిసి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సూచనలిచ్చారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో లేని ఎన్నో పథకాలను ప్రవేశపట్టి ప్రజలకు అందించిందన్నారు. ప్రతి గడప, గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని చెప్పాలన్నారు. బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని, ఉప్పల్‌ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పని చేసి బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. ప్రజలు బీఆర్ఎస్ వేపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షుడు డాక్టర్ బీవీచారి, నాయకులు కైలాస్‌పతిగౌడ్, లక్ష్మీనారాయణ, యాదగిరి, యాదమ్మ,కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జిలు, పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

కాప్రా, నవంబర్ 7 : నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటానని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నా రు. మంగళవారం కాప్రాచెరువు సమీపంలోని కట్టమైసమ్మ ఆలయం వద్ద కాప్రాసర్కిల్ నాయీ బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కుల వృత్తులు చేసుకుంటూ జీవించే నాయీబ్రాహ్మణుల పరిస్థితి తనకు తెల్సునని, వారికి అన్నివిధాలుగా అండగా ఉండి అభ్యున్నతి కోసం పాటుపడుతానని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజారిటీతో గెలిపించా లని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించేలా ఆశీర్వదించాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, బీఎల్ఆర్ సోదరుడు బండారి నీలంరెడ్డి, నాయీబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఉప్పల ప్రకాష్, శంకర్, గడియారం రామకృష్ణ, ఉప్పల కృష్ణ, బాలనర్సింహ, అశోక్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బీఎల్ ఆర్ ట్రస్టు సహాయం

రామంతాపూర్, నవంబర్ 7 : రామంతాపూర్ డివిజన్, పాతరామంతాపూర్ నివాసి ఆటోడ్రైవర్ రుద్రవరం మహేశ్(45 )అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ ట్రస్టు అధినేత బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ట్రస్టు సభ్యులు అతని ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా కష్టాల్లో ఉన్న తమ కుటుంబానికి సహాయం అందించిన బండారి లక్ష్మారెడ్డి కి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


చర్లపల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ తరపున ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీఆర్ఎస్ నాయకులు